



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జనవరి 24 2025 | సంపుటి :0 | సంచిక : 103 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


# పాత రికార్డులన్నీ బ్రేక్

### ఒకే రోజు మూడు కంపెనీల ద్వారా

### రాష్ట్రానికి రూ. రూ.56,300 కోట్ల పెట్టుబడులు

### కంపెనీల ఏర్పాటుతో దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు

గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఒకే రోజు భారీ పెట్టుబడులను సమీకరించింది. ముఖ్యంగా 3 కంపెనీల ద్వారా రాష్ట్రానికి రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్ర యువతకు దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ 'సన్ పెట్రో కెమికల్స్' రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు. పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఎం సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించే తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చిన సన్ పెట్రో కెమికల్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గత ఏడాది దావోస్లో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందని అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్‌కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణలో మరో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ అందుబాటులోకి రానుంది.

2లో



## తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్

- చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్లకు నేషనల్ హైవేకు ఎంపీ రఘురందన్‌రావు హామీ



2లో

## విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

- త్వరలో గ్రేటర్‌లో కలవనున్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు



2లో

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్..

### 20 మందికి పైగా మావోయిస్టులు మృతి

### ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 20మందికి పైగా మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీసులు తాజాగా ధ్రువీకరించారు.



హైదరాబాద్: ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో ఇటీవల భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మందికిపైగా మావోయిస్టు లు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్ లోనే మావోయిస్టు మరో అగ్ర నేత కూడా మృతిచెందినట్లు తాజాగా తెలిసింది. ఇప్పటి వరకు 17 మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌కు తరలించారు. మిగతా మృతదేహాల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.



## మంత్రి సీతక్క వ్యాఖ్యలతో పల్లెల్లో ఎన్నికల ఫీవర్



- ఏ నలుగురు ఉన్న చోట్ల ఎన్నికలపై చర్చ
- స్థానిక సంస్థల ఎన్నికలపై ఊహాగానాలు
- త్వరలో రాష్ట్రంలోని 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లోని సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు

2లో




## వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదు

హైదరాబాద్,వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. పెన్షన్లలో కోతలు విధించడమంటే.. వారి నోటికాడి బుక్కను లాగేసుకోవడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీలో కొడుకు ఇంటి పన్ను కట్టలేదని తల్లి వృద్ధాప్య పెన్షన్‌లో కోత విధించిన ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. కొడుకు ఇంటి పన్ను కట్టకుంటే, తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపడం అన్యాయం, అమానుషం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు,

2లో



## ఆదిలాబాద్ జిల్లాలో విషాదం.. ఖోఖో ఆడుతూ కుప్పకూలిన విద్యార్థి



నార్నూర్: ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విషాదం చోటు చేసుకుంది. ఖోఖో ఆడుతూ తొమ్మిదో తరగతి విద్యార్థి బన్నీ (14) ఒక్కసారిగా కుప్పకూలాడు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. గణతంత్ర దినోత్సవం కోసం పాఠశాలలో ఆటలు ఆడిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. బాలుడు బన్నీకి గతంలో గుండె సంబంధిత చికిత్స చేసి స్టెంట్లు వేసినట్టు సమాచారం.

## సంపాదకీయం

### రేషన్ కార్డులు అర్హులకు దక్కినపుడే ఆహారభద్రత!

రాష్ట్రంలో జనవరి 21 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం మళ్ళీ ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకుంటామని, గతంలో ప్రజాపాలనలో భాగంగా తీసుకున్న దరఖాస్తులను కూడా పరిగణనలో పెట్టుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామనీ, ఇకపై అర్హులకు ఆహార భద్రత కార్డుగా ఇచ్చే స్మార్ట్ కార్డ్ వాడి రేషన్ దుకాణాల నుంచి బియ్యం తీసుకోవచ్చని కూడా నిర్ణయించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ వెబ్‌సైట్ అందిస్తున్న వివరాల ప్రకారం%-% అంత్యోదయ అన్న యోజన, అన్నపూర్ణ కార్డులు సహా మొత్తం రేషన్ కార్డుల ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుత రాష్ట్ర జనాభా 3,81,00,000 మందిలో 2,81,63,759 మంది రేషన్ లబ్ధిదారులుగా ఉన్నారు. జీడీపీ, జీఎస్‌డీపీ ఆధారిత ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగినట్లు ప్రభుత్వాలు చెప్పుకున్నప్పటికీ, దేశంలో పేదరికం, ఆకలి, నిరుద్యోగం తగ్గడం లేదు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు మన దేశం ఇంకా చాలా దూరంలో ఉంది. దేశంలో, రాష్ట్రంలో అనారోగ్య మరణాలు, అకాల మరణాలు పెరిగిపోతున్నాయి. స్త్రీలలో, పిల్లల్లో రక్తహీనత పెరుగుతున్నది. ఆహార భద్రత చట్టం కింద కార్బోహైడ్రేట్స్ అందించడానికి బియ్యం, గోధుమల లాంటివి నెలకు ఐదు కిలోలు ఉచితంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ చేస్తున్నప్పటికీ, నిజమైన పోషకాహార భద్రత మెజారిటీ ప్రజలకు ఇప్పటికీ అందడం లేదు.

భారతదేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లక్షల కోట్లు ఖర్చు పెట్టి, ప్రజలకు చవక ధరలకు ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, దేశ జీడీపీలో ఆహార సబ్సిడీపై కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఖర్చు వాటా 2014%-%-15లో 0.9 శాతం కాగా, అది 2024%-%-25 నాటికి 0.6 శాతానికి పడిపోయింది. కరోనా కాలంలో ఒక్క సంవత్సరం 2020-%-%21లో మాత్రమే అది జీడీపీలో 2.7 శాతానికి చేరింది. నిజానికి కేంద్ర ప్రభుత్వం జీడీపీలో కనీసం 5 శాతం కేటాయించినా అన్ని ముఖ్యమైన ఆహార ఉత్పత్తులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు సబ్సిడీ ధరలపై అందించవచ్చు.

సమగ్ర కుటుంబ సర్వే నివేదికపై మార్చి 2019లో ప్రభుత్వ ప్రెజెంటేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు పొందడానికి అర్హులు ఎవరంటే%-% దళిత కుటుంబాలుబీ అత్యంత వెనుకబడిన ఆదివాసీ తెగల కుటుంబాలుబీ ఇతర గిరిజన కుటుంబాలుబీ దినసరి కూలీ కుటుంబాలుబీ ఇంట్లో ఒక్క గది మాత్రమే ఉన్న కుటుంబాలుబీ మట్టితో కట్టిన ఇల్లు, తాత్కాలిక షెల్టర్, పాక్షికంగా ధ్వంసం అయిన రెండు గదుల ఇల్లు ఉన్న కుటుంబాలుబీ అనాథలు, వికలాంగులు ఉన్న కుటుంబాలు, శాశ్వత నివాసం లేని సంచార జాతుల కుటుంబాలుబీ ఇతర చోట్ల శాశ్వత నివాసం ఉన్న సంచార జాతులుబీ ఇప్పటికీ వృత్తిలో ఉన్న చేతి వృత్తుల కళాకారులు. ఆహార భద్రత రేషన్ కార్డు మంజూరు చేయడానికి ప్రధాన మార్గదర్శకం గ్రామీణ ప్రాంతంలో లక్షన్నర లోపు ఆదాయంబీ పట్టణ, నగర ప్రాంతాలలో 2 లక్షల లోపు ఆదాయం కలిగి ఉండడం. ఈ ఆదాయాన్ని నిర్ధారించడానికి ప్రాతిపదిక%-% రెవెన్యూ శాఖ అధికారులు ఎంక్వైరీ చేసి ఆదాయ సర్టిఫికెట్ జారీ చేయటం. కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం కాకుండా, ఈ అధికారులకు మరో రూపంలో కుటుంబ ఆదాయాన్ని తెలుసుకునే మార్గమేమీ లేదు. రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి, ఒక కుటుంబానికి అతి తక్కువ ఆదాయం చూపిస్తూ ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ చేస్తే దానికి ఎంత క్రెడిబిలిటీ ఉన్నట్లు?తెలంగాణ గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రైవేట్ రంగ సంస్థలలో ముఖ్యంగా వివిధ వ్యాపార, వాణిజ్య, సేవా రంగ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న దశలో నెలసరి వేతనంపై ఆధారపడి బతుకుతున్న వారి సంఖ్యపై ఎవరికీ స్పష్టత లేదు. అలాగే వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న పర్మినెంట్, క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్యపై కూడా స్పష్టత లేదు. వివిధ రాష్ట్రాల నుండీ తెలంగాణకు తరలివస్తున్న వలస కార్మికుల వివరాలను నమోదు చేసే యంత్రాంగం, విధానం కూడా లేదు. ముఖ్యంగా పట్టణ, నగర ప్రాంతాలలో ప్రైవేట్ రంగంలో కార్మికుల, ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, వారికి ఆయా సంస్థలలో నియామక పత్రాలు, వేతన రసీదులు, సాంఘిక సంక్షేమ పథకాలు ఉండవు. పని గంటలు, సెలవులు కూడా నిర్దిష్టంగా ఉండవు. అదనపు పని గంటలు పని చేస్తే, అదనపు వేతనం చెల్లిస్తారన్న గ్యారంటీ లేదు. ఇవన్నీ ప్రైవేట్ రంగ ఉద్యోగులకు, కార్మికులకు అందేలా చూడాల్సిన బాధ్యత కార్మిక శాఖపై ఉంది. కానీ గత మూడు దశాబ్దాలుగా కార్మిక శాఖ ఆ బాధ్యత తనది కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నది.

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందుతున్న వారి ఆదాయాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఎంత మాత్రం లేదు. కాబట్టి రేషన్ కార్డు కావాలనుకున్న ప్రతి కుటుంబం మార్గదర్శకాలకు అనుగుణంగా స్వయం ప్రకటిత డిక్లరేషన్‌తో, ఆదాయం చెప్పి దరఖాస్తు చేసుకుంటున్నది. ఆయా కుటుంబాల వద్దకు ఎంక్వైరీకి వెళ్ళిన రెవెన్యూ సిబ్బంది, తమ విచక్షణతో దానిని ఆమోదించడమో తిరస్కరించడమో చేస్తున్నారు.

# మంత్రి సీతక్క వ్యాఖ్యలతో పల్లెల్లో ఎన్నికల ఫీవర్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చోట గూమి కూడినా స్థానిక సంస్థల ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నారు. ఈసారి ఎవరు పోటీ చేస్తారు..? పోటీ చేసే ఫలానా మల్లయ్య లేదా ఎల్లయ్య గెలుస్తాడా..? ఓట్లు పడతాయా..? అని సీరియస్ డిస్కషన్ పెట్టుంటున్నారు. ఇక నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సైతం ఎదురు చూస్తున్నారు. సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న వారు గ్రామాల్లోనే మకాం వేసి ప్రజల్ని మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మంచి, చెడులతో ఏమాత్రం సంబంధం లేకుండా గ్రామాల్లో ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి ప్రత్యేకంగా మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తున్నారు. తమను గెలిపిస్తే.. గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక అప్డేట్ ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయగా.. ఇప్పటికే నివేదిక సిద్ధమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగించుకొని వచ్చాక ఆమోదం పొందుతుందని తెలిపారు. బుధవారం సెక్రటేరియట్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మంత్రి.. సీఎం రేవంత్ వచ్చాక పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటుందని అన్నారు. కాగా, మంత్రి ప్రకటనతో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికలు ఉండే ఛాన్స్ ఉందని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా పోటీ చేసే వారు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొత్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. 1,14,620 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. క్రితంసారి 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో మ్నొత్తం 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా మరో 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిసింది. గతేడాది ఫిబ్రవరితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

### రైతు మహా ధర్నాకు అనుమతి

తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ భారీ రైతు మహా ధర్నా నిర్వహించేందుకు సిద్ధం కాగా.. పోలీసులు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 21వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ రైతు మహా ధర్నాను నిర్వహించాలని.. ముందుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కాగా.. అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు తెలంగాణ హైకోర్టుకు ఎక్కారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఈనెల 28వ తేదీన రైతు మహా ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్‌కు అనుమతులు ఇచ్చింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ వర్గాలు సంతోషంలో ఉన్నాయి. ఈనెల 28వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు మహా ధర్నా నిర్వహించుకోవచ్చని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే ఈ రైతు మహా ధర్నాకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఇతర నాయకులు హాజరు కానున్నారు. తెలంగాణ అసెంబ్లీ



ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మొదట.. ఈనెల 21వ తేదీన ఈ రైతు మహాధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినా.. అందుకు పోలీసులు అనుమతించలేదు. అయితే జిల్లాల్లో ప్రస్తుతం గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ నల్గొండ జిల్లా పోలీసులు ఈ రైతు మహా ధర్నాకు అనుమతి నిరాకరించారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు.. ఈ రైతు మహా ధర్నా అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు అనుమతిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## కొత్తరేషన్‌కార్డులతో 40 లక్షల మందికి లబ్ధి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రస్తుతం తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇప్పటికే అప్లై చేసుకున్న వారికి సంబంధించి రేషన్ కార్డు అర్హత కలిగిన వారి జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేరు లేని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే గ్రామ సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం.. రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారు ఈ గ్రామసభల్లో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, ప్రభుత్వం సూచిస్తోంది. దీంతో గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. అయితే రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామ సభల్లో తీవ్ర గందరగోళం, ఆందోళనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. 10 ఏళ్ల పాటు రేషన్ కార్డుల జారీపై దృష్టి పెట్టలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తోందని



చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్, మానకొండూరులో నిర్వహించిన గ్రామసభలకు హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రేషన్ దుకాణాల్లో ఇక నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తేల్చి చెప్పారు. అయితే రేషన్ కార్డు రాని వారు అధైర్యపడొద్దని.. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు రాలేదని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పేదలందరికీ రేషన్ కార్డులు ఇస్తామని.. ప్రతిపక్షాలు ఆరోపణలను ఎవరూ పట్టించుకోవద్దని చెప్పారు. ప్రజాపాలన సందర్భంగా వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన గ్రామసభలు.. ఈనెల 24వ తేదీ వరకు కొనసాగనున్నాయి. అయితే ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా.. అందులో పేరు లేకపోతే ఈ గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవాలని ప్రభుత్వం చెప్పడంతో.. ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు.

## పాత రికార్డులన్నీ బ్రేక్

మొదటిపేజీ తరువాయి

రూ.10 వేల కోట్లతో దీనిని నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కంపెనీ 400 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అటు, రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు జేఎస్?డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్ నెలకొల్పనుంది. దాదాపు రూ.800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనికి సంబంధించి దావోస్? వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో జేఎస్‌డబ్ల్యు డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జేఎస్‌డబ్ల్యు యూఏవీ లిమిటెడ్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. ఐటీ, ఫార్మాతో పాటు అన్ని రంగాల పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, ఈ ఒప్పందంతో రక్షణ రంగంలో కీలక ఆవిష్కరణలతో పాటు డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం రక్షణ రంగంలో సరికొత్త ట్రెండ్ సృష్టిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

## తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే అనేక మార్గాల్లో కొత్త రహదారులు మంజూరు చేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న పలు జాతీయ రహదారులను కూడా విస్తరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య అత్యతం రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ రహదారిని 4 నుంచి 6 వరుసలుగా విస్తరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి. మరికొన్ని ప్రాంతాల మధ్య కొత్తగా రహదారులు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రహదారులు నిర్మిస్తుండగా.. మరికొన్ని రోడ్లను కేంద్రం నిర్మిస్తోంది. తాజాగా తెలంగాణలో మరో నేషనల్ హైవే నిర్మాణంపై కీలక హామీ వచ్చింది. చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్ల వరకు నేషనల్ హైవే నిర్మించాలని ఎప్పట్నుంచో డిమాండ్ ఉంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతులు కూడా సమర్పించారు. తాజాగా.. ఆ నేషనల్ హైవేపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నిర్మాణం విషయాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. స్థానిక ప్రజల ఆంకాంక్షల మేరకు రోడ్డు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పలువురు ఈ విషయంపై ఎంపీకి వినతిపత్రం అందించారు. చేగుంట -%సిరిసిల్ల మధ్య నేషనల్ హైవే చేపడితే రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడకు ఈజీగా చేరుకోవచ్చునని అన్నారు. వేములవాడ- హైదరాబాద్ మధ్య కూడా దూరం తగ్గుతుందని చెప్పారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఈ రహదారి అంశాన్ని తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. నేషనల్ హైవే మంజూరుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి రహదారి నిర్మాణంపై చర్చిస్తానని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చారు. కాగా, ఎంపీ ప్రకటనతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్లుగా ఈ రహదారి నిర్మాణం కోసం పోరాడుతున్నామని చెప్పారు. త్వరితగతిన రహదారి మంజూరైతే.. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయని అంటున్నారు.

## విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మహా నగరం విశ్వ నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని టాప్ సిటీల్లో హైదరాబాద్ కూడా ఒకటిగా నిలుస్తోంది. లండన్, న్యూయార్క్ వంటి ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ట్రైసిటీలు ఉండగా.. నగర విస్తరణలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని కూడా నిర్మిస్తున్నారు. దాదాపు 20 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోనుంది. ఇక నగర విస్తరణలో భాగంగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని పెంచాలని భావిస్తోంది. ఔటర్ రింగు రోడ్డు వరకూ జీహెచ్ఎంసీని విస్తరణపై దృష్టిపెట్టింది. 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లనను గ్రేటర్‌లో కలపాలని భావిస్తోంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే మున్సిపల్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమచారం. జీహెచ్ఎంసీ కాకుండా ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ నగరంతో పోలిస్తే అభివృద్ధిలో ఇవి వెనుకబడ్డాయి. నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఓఆర్ఆర్ వరకూ ఒకేవిధంగా అభివృద్ధి చేసేందుకు వాటిని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

## వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదు

మొదటిపేజీ తరువాయి

అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయి. పింఛన్ డబ్బులను కూడా ఇంటి పన్ను కింద జమ చేసుకుంటే, ఆ వృద్ధుల బతుకు బండి నడిచేది ఎట్ల? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ప్రతి నెలా రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు వచ్చే రూ. 2 వేల పింఛన్‌ను గుంజుకోవడం దుర్మార్గమైన చర్య అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒకవైపు లబ్ధిదారుల్లో కోత విధిస్తూ, మరో వైపు చేతికందిన పింఛన్‌ను ఇంటి పన్ను బకాయిలో జమ చేయడం శోచనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీ పరిధిలో 15 మంది వృద్ధులకు వెంటనే పింఛన్లు చెల్లించాలని, ఇంటిపన్ను, ఇతర కారణాలు చెప్పి పింఛన్లు ఆపకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# సైఫ్ పై దాడి లో సినిమా ట్విస్ట్

# కత్తి పోట్లా ? ఉత్తి పోట్లా ?

**శివప్రసాద్,మేనేజింగ్ ఎడిటర్**

పోయిన వారం ప్రముఖ నటుడు సైఫ్ అలీ ఖాన్ పై ముంబై లోని అతని ఇంటిలోనికి దుండగుడు ప్రవేశించి 6 సార్లు కత్తితో పొడిచాడని అందరికీ తెలుసు.సైఫ్ చేతిపై మెడపై దుండగుడు కత్తితో పొడిచాడని,వీపులో వెన్నుపూసకు ఆనుకొని రెండున్నర ఇంచుల కత్తి ముక్క ఇరుక్కుపోయిందని,లోతైన గాయం అయ్యిందని,వెన్నులో ఇరుక్కుపోయిన కత్తి ముక్క ఆపరేషన్ చేసి తొలగించారని వార్తలు వెలువడ్డాయి.ఈ సంఘటనతో దేశం మొత్తం ఉలిక్కిపడింది.సైఫ్ కు సానుభూతి చూపించారు.ఈ సంఘటనపై పోలీసులు త్వరిత స్పందన,విచారణను అందరూ అభినందించారు.సైఫ్ పై దాడి తర్వాత రకరకాల వార్తలు చక్కర్లు కొట్టాయి. సైఫ్ కు ఇంటిలో పనిచేసే పనిమనిషి తో అక్రమ సంబంధం ఈ దాడికి కారణమని, సైఫ్ భార్య కరీనా కపూర్ కు ఈ దాడిలో ప్రమేయముందని కూడా గుసగుసలు వినిపించాయి. సైఫ్ పై దాడి చేసిన దుండగుడు పాపం నిరుద్యోగి అని, నిరాశా నిస్పృహలు ఆవహించిన ఈ బంగ్లాదేశ్ చొరబాటు దారుని పట్ల అసహజ ప్రేమ వొలుక బోస్తూ కొన్ని వార్తలు వెలువడ్డాయి.ఈ ఊహా ప్రచారాలు ఇలా రేగి సద్దుమనుగుతుంటే, నిన్న సైఫ్ అలీ ఖాన్ ముంబై లీలావతి హాస్పిటల్ నుండి నడిచొచ్చిన తీరు మళ్ళీ కొత్త కొత్త ఆరోపణలకు దారితీసింది.మధ్య ప్రదేశ్ భోపాల్ లో దాదాపు 15 వేల కోట్ల విలువ గల సైఫ్ పూర్వీకుల ఆస్థులు ప్రభుత్వం స్వాదీనం చేసుకోబోతున్నదని వార్తలు వెలువడ్డాయి.సైఫ్ పై దాడి గురించి బహిరంగంగా ఏ విషయం పై కూడా స్పష్టత లేదు.విదియ నాడు కాకున్నా తదియ నాడు విషయం బయటపడి తీరుతుంది.కానీ, సైఫ్ కు వీపులో 2.5 ఇంచుల కత్తి ముక్క ఇరుక్కుపోతే, ఆపరేషన్ జరిగితే సైఫ్ డాన్స్ చేసినట్టు చేతులు ఊపుకుంటూ రావడం ఏమిటని మహారాష్ట్ర మంత్రి నితీశ్ రాణే నిన్న బహిరంగ విమర్శ చేసాడు.మాజీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రస్తుతం బిజెపి లో ఉన్న సంజయ్ నిరుపం కూడా సైఫ్ పై దాడి పట్ల అనుమానం వ్యక్తం చేశాడు.చివరికి మజ్లిస్ నాయకుడు వారిస్ పఠాన్ కూడా ఈ దాడిని బోకస్ అంటూ విమర్శించాడు.సైఫ్ పై దాడి సంఘటన లో ఏ రహస్యాలున్నా బయట పడితీరతాయి.సైఫ్ ఆస్తుల సంరక్షణకు ఈ దాడిని ఉపయోగించి సానుభూతి కి ప్రయత్నించారా! అక్రమ సంబంధాలు ఏమైనా కారణమా! అనే విషయం విచారణ సంస్థలు తేలుస్తాయి. ఈ మొత్తం సంఘటనలో ఒక విషయం మాత్రం అందరినీ ఆకర్షిస్తున్నది.ఈ దాడికి పాల్పడ్డాడని అరెస్టు కాబడ్డ బంగ్లాదేశ్ వ్యక్తి ఉద్యోగం లేనివాడని, ఏ ఆధారం లేని అతడు ఈ దారి ఎంచుకున్నాడని కొన్ని మీడియా సంస్థలు పనిగట్టుకొని ప్రచారం చెయ్యడం మాత్రం ఖచ్చితంగా దేశ వ్యతిరేక శక్తుల ప్రభావిత చర్యనే.కాశ్మీర్ తీవ్రవాది బుర్హాన్ వణీ ఒక టీచర్ కొడుకని, తీవ్రవాది అఫ్జల్ చదువుకున్న వ్యక్తి అని ప్రచారం జరిగిన విషయం ఎవ్వరూ మరచిపోలేదు.ఈ బంగ్లాదేశ్ దుండగుడు ఎందుకు భారత్ వచ్చాడు? అతని నిరుద్యోగానికి మన దేశానికి ఏమిటి సంబంధం? ఒక దేశ ద్రోహిని నిరుద్యోగి అనే నెపంతో ఈ కుట్ర కోణాన్ని నిర్వీర్యం చేసే కుట్ర సాగదు. సైఫ్ పై దాడి వ్యక్తిగత సమస్య కాదు.ఇందులో రాజకీయ, మత కోణం దాగి ఉన్నది.దేశ వ్యతిరేక సెక్యులర్ ప్రచారం సాగదు,సాగనివ్వకూడదు.



## మేడ్చల్ లో భారీ అగ్ని ప్రమాదం




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

ఈమధ్య మేడ్చల్ పిఎస్ పరిధిలో ఒక కాటన్ గోడౌన్ కాలి పోయిన విషయం మరవక ముందే ఇంకొక భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారి పక్కన క్లాసిక్ దాబా వద్ద ఉన్న పోలిక్యాబ్ శానిటేషన్ ఎలక్ట్రికల్ షాప్ లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది ఒక ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. సుమారుగా కోటికి పైగా ఆస్తి నష్టం ఉంటుందని షాప్ యజమాని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుగుతున్నది.ప్రజలు వ్యాపార సంస్థలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని,రాబోయే ఎండాకాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలని అగ్నిమాపక దళ అధికారులు,పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు.

## గుంతలు పడ్డ రోడ్డును మర్మతులు చేసిన మెట్ పల్లి పోలీసులు.

**ంకరపత్రం ప్రతినిధి, మెట్ పల్లి, జనవరి 23.**



రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రదేశాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతూ ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసులు కృషి చేస్తునారు.,దీనిలో భాగంగా మెట్ పల్లి పట్టణం లోని టీ జి ఎస్ ఆర్ టి సి బస్ డిపో సర్కిల్ దగ్గర గుంతలు ఏర్పడగా వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజల సౌకర్యం వారి భద్రత దృష్ట్యా మెట్ పల్లి ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ మానవత ద్రూక్పధం తో స్థానికుల సహాయంతో కంకర తెప్పించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చి వేశారు., రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న ఎస్సై కిరణ్ ని పట్టణ ప్రజలు,వాహనదారులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## 76 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే .

**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి, జనవరి 23.**

మెట్పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారంమెట్పల్లి,ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల, మెట్పల్లి పట్టణనికి చెందిన 76 మంది లబ్ధిదారులకు 2,347,000/- ఇరవై మూడు లక్షల నలపై ఏడువేళ రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాటు మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత సత్యనారాయణ , వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు , మారు సాయి రెడ్డి ,సందిరెడ్డి శ్రీనివాస్ , కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ..

## ప్రభుత్వ పథకాలు అర్హులకు అందజేస్తాం

**– కోరుట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు**

**కరపత్రం న్యూస్ కోరుట్ల**



నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేసేలా కృషి చేస్తామని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వడి నరసింహారావు అన్నారు ఈరోజు కోరుట్ల పట్టణంలోని 23వ వార్డులోపుప్పాల ఉమాదేవి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన వార్డు సమావేశంలో పాల్గొన్న జువ్వడి నరసింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చినటువంటి హామీ మేరకు నాలుగు అంశాల్లో ఇప్పుడు గ్రామ సభలు వార్డు సభ నిర్వహిస్తున్నది ప్రభుత్వం అని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ భరోసా తదితర కార్యక్రమాన్ని అందేలా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమిషనర్ బట్టు తిరుపతి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ అన్నం అనిల్ గడ్డమీది పవన్ గడ్డం వెంకటేశం గౌడ్ ఎలిసెట్టి భూమారెడ్డి సోగ్రాభి నేమురి భూమయ్య తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర నేతాజీదే

**– కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు**



**కరపత్రం న్యూస్ కోరుట్ల జనవరి23**

దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అసమానమైనదని వెలకట్టలేనిదని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగ రావు అన్నారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలోని నందిచౌకు వద్ద ఉన్న నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం ప్రసంగించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మున్సిపల్ కౌన్సిలర్ ఎంబెరీ నాగభూషణం గడ్డం మధు వెంకటేశ్వరరావు బెజ్జారపు రాజు తదితరులు పాల్గొన్నారు

## నేడే జర్నలిస్ట్ అమరవీరుల స్థూప నిర్మానానికి శంకు స్థాపన...

**– కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మాణం**

**కరపత్రం న్యూస్ కోరుట్ల:: జనవరి 23**

రాష్ట్రంలో ఎక్కడా లేని విదంగా కోరుట్ల ప్రెస్ క్లబ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జర్నలిస్ట్ అమర వీరుల స్థూపము నిర్మాణానికి కల్లూరు రోడ్డు లో కెడిసిసి బాంక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదురుగా స్థూపనిర్మాణానికి కేంద్రంగా ఎంచుకోవడం అందరికి తెలిసిన విషయమే. ఇట్టి జర్నలిస్ట్ స్థూప నిర్మాణ శంకు స్థాపనకు కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు గారి సమక్షంలో 24 జనవరి 2025 శుక్రవారం చేయ నిశ్చఇన్చుకున్నామని ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ లో అన్ని జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొంటూ... వారి వారి యూనియన్ జిల్లా రాష్ట్ర నాయకులను కూడా ఆహ్వానించవల్సింది గా తెలియజేస్తున్నామని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర చంద్రశేఖర్,ఆకుల మల్లికార్జున్ అన్నారు.స్థూప నిర్మాణ కమిటీలో ఆకుల మల్లికార్జున్, చావ్లా నవీన్,అంజు గౌడ్, ముబీన్,చేట్పల్లి లక్ష్మణ్,గజం శంకర్ సభ్యులుగా ముందుండి నిర్వహిస్తారని వారు అన్నారు.

## ప్రాధాన్యత ప్రకారం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు...



**– రామగుండం నగర్ మేయర్ బింగి అనిల్ కుమార్**

**కరపత్రం రామగుండం జనవరి, 23:**

ప్రాధాన్యతా ప్రకారం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గురువారం 30 వ డివిజన్ సీతా నగర్ లో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ది పొందుతారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కొత్త ఆహార భద్రతా కార్డులు ఈ నెల 26 నుండి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ వార్డు సభలో రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి , నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు , ఎ ఇ . మీర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా గురువారం 5, 10, 15, 20, 25, 29, 30 35, 40, 45, 50 డివిజన్ లలో వార్డు సభలు జరిగాయి.

## ఖోఖో ప్రపంచకప్ రిఫరీకి సన్మానం..

**కరపత్రం ప్రతినిధి, మెట్ పల్లి, జనవరి 23.**



ఖో ఖో ప్రపంచకప్ రిఫరీ పట్టణ ప్రభుత్వ పాఠశాల పీఈటి అనంతుల రవీందర్ ను పాఠశాల పూర్వ విద్యార్థులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దావుద్ రణధీర్, సాహెూ శ్రీను, ప్రసాద్, ఖాసిం, దీపక్, రమేష్, నగేష్, నరేష్, నవీన్, రోహిత్, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయి

**– కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కరపత్రం న్యూస్ కోరుట్ల:: జనవరి 23**



కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ కి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని అన్నారు.అనంతరం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి వాళ్ళ నానమ్మ ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని జువ్వాడి నర్సింగ రావు పరామర్శించారు.ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి ,గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, పాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం హన్మక్క, ఏనుగుందుల పద్మ, బండ్ల సరోజన, కుర్మ తిరుపతి, తాటికొండ బాబు, నగునూరి గంగాధర్ గౌడ్, చింతకుంట సంజీవ్ రెడ్డి ,ధ్యావనపెల్లి రామకృష్ణ, గడప శంకర్, బెజ్జరపు వెంకట స్వామి, బాధ రాజు ,బొల్లపల్లి రాజలింగం ,బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, తోట్ల మహేష్, దోద రంజిత్ రెడ్డి, పల్లపు అశోక్, శంకర్, అదీబ్ ,గడప ముకేశ్ ,పెరుమాండ్ల వెంకటేష్, ఎంపివో కృపాకర్, పంచాయతీ సెక్రటరీ పాతర్ల నవీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎవరీ ఉషా వాన్స్..?
## గూగుల్‌లో తెగ వెతికిన అమెరికన్లు

**వాషింగ్టన్ కరపత్రం**



అమెరికాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ తన ఆహార్యంతో అందరి దృష్టిని ఆకర్షించారు ఉషా వాన్స్ . నూతన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సతీమణి, భారత సంతతి మహిళ అయిన ఆమె గురించి తెలుసుకొనేందుకు అమెరికన్లు ఆసక్తి చూపిస్తున్నారు. మతం, పౌరసత్వం వంటి వ్యక్తిగత సమాచారం కోసం గూగుల్‌లో సెర్చ్ చేశారు ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. యేల్ యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు. న్యాయ విభాగంలో సుదీర్ఘ కాలం పనిచేశారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే పరస్పరం ఇష్టపడ్డారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. హిందూ సంప్రదాయంలో వీరి వివాహం జరగడం విశేషం. ఈ దంపతులకు ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. తన కెరీర్‌లో అడుగడుగునా ఆమె అండగా ఉంటుందని వాన్స్ గతంలో వెల్లడించారు. భర్త క్రిస్టియానిటీ, ఆమె హిందూ మతాన్ని అనుసరిస్తున్నారు.వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. జన్మతః పౌరసత్వం పొందిన ఉషా వాన్స్‌పై ఈ ఆర్డర్ వల్ల ఎలాంటి ప్రభావం ఉండదు. అది అమల్లోకి వచ్చిన తర్వాత పుట్టిన పిల్లలకు మాత్రమే ఆ నిబంధన వర్తిస్తుంది. ఇదిలా ఉంటే.. జేడీ వాన్స్ ప్రమాణ స్వీకార సమయంలో ఆమె తన ముగ్గురు చిన్నారులను చూసుకుంటూ.. మరోవైపు భర్త పక్కనే ఉంటూ ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించారు.

## ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య రోజంతా విమానంలో తిరిగిన పిల్లి

**వెల్లింగ్టన్ కరపత్రం**



మెనే కూన్ జాతికి చెందిన 'మిట్టెన్స్' అనే పెంపుడు మార్జాలం (8) అనూహ్యంగా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య రోజంతా మూడు ట్రిప్పులు విమానంలో తిరిగింది. కార్గోలో ఉన్న ఈ పిల్లి బోనును సిబ్బంది గమనించకపోవడమే దీనికి కారణం. పిల్లి యజమానురాలి కుటుంబం జనవరి 13న న్యూజిలాండ్‌లోని క్రైస్ట్‌చర్చ్ నుంచి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌కు మారింది. "ఆ రోజు మెల్‌బోర్న్ విమానాశ్రయంలో దిగాక లగేజీ కేంద్రంలో మిట్టెన్స్ కోసం నేను ఎదురుచూస్తున్నా. మూడు గంటలు గడిచినా మా పిల్లి బోను జాడ లేదు. సిబ్బందిని ఆరా తీస్తే విమానం మళ్లీ న్యూజిలాండ్ వెళ్లిపోయిందని చెప్పారు. మిట్టెన్స్ అందులోనే ఉంది. వెంటనే 'ఎయిర్ న్యూజిలాండ్' పైలట్‌కు విషయం చెప్పడంతో మిట్టెన్స్ ఇబ్బందిపడకుండా కార్గోలోని హీటర్ ఆన్ చేశారు. ఆ తర్వాత మళ్లీ క్రైస్ట్‌చర్చ్ నుంచి మెల్‌బోర్న్ ట్రిప్పులో మా పిల్లి తిరిగి వచ్చింది" అని యజమానురాలు మార్గో నీస్ వివరించారు. 24 గంటల తర్వాత తనను చూడగానే మిట్టెన్స్ వచ్చి చేతుల్లోకి వాలిపోయిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## చేదు నిజాన్ని క్షమాపణ మార్చలేదు.. ట్రంప్ నిర్ణయంపై న్యాయమూర్తులు

**క్యాపిటల్ హిల్‌పై దాడి నిందితులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించడాన్ని పలువురు న్యాయమూర్తులు తప్పుబట్టారు.**

**కరపత్రం డెస్క్**



క్యాపిటల్ హిల్ భవనంపై దాడి చేసిన తన మద్దతుదారులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ నిర్ణయాన్ని ముగ్గురు ఫెడరల్ న్యాయమూర్తులు ఖండించారు.

అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ అనంతరం ట్రంప్.. 2021 జనవరి 6 నాటి దాడుల్లో పాల్గొన్న 1500 మందికి క్షమాభిక్షను ప్రకటించారు. దీనిపై న్యాయమూర్తి తాన్యా చుట్కాన్ స్పందిస్తూ.. 'ఆ చేదు నిజాన్ని ఏ క్షమాపణ మార్చలేదు. శాంతియుతంగా జరగాల్సిన అధికార మార్పిడిలో చోటుచేసుకొన్న ఉల్లంఘనను సరిదిద్దలేరు' అని వ్యాఖ్యానించారు.

'2020 అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ఎలాంటి మోసం జరగలేదు. శాంతియుతంగా జరగాల్సిన అధికార బదిలీకి నాడు ఓడిపోయినవారు ఆటంకం కలిగించడం సరికాదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావచ్చు' అని జడ్జి బెరిల్ హూవెల్ అన్నారు. ఇలాగే.. మరో న్యాయమూర్తి కొలీన్ కొల్లార్ కోటెల్ సైతం ట్రంప్ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఈ కేసుకు సంబంధించిన వీడియోలు, విచారణ రికార్డులు, జ్యూరీ తీర్పులను భద్రపరిచినట్లు తెలిపారు. 2021 జనవరి 26న అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ విజయాన్ని ధ్రువీకరించేందుకు వాషింగ్టన్ క్యాపిటల్ భవనంలో కాంగ్రెస్ సమావేశమైంది. అయితే, ఇది జరగడానికి కొన్ని గంటల ముందు ట్రంప్ తన మద్దతుదారులను ఉద్దేశిస్తూ ఆవేశపూరితంగా ప్రసంగించారు. దీంతో వారు వేలాదిగా క్యాపిటల్ భవనంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించారు. ఈ ఘటనలో 140 మందికి పైగా పోలీసు అధికారులు గాయపడ్డారు. దాడుల్లో పాల్గొన్న 1,500 మందిపై వాషింగ్టన్ ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. ఆ ఛార్జ్‌షీట్‌లో ట్రంప్ పేరు కూడా ఉంది.

## లాస్ ఏంజెలెస్‌లో మళ్లీ మొదలైన కార్చిచ్చు.. గంటల్లో వేల ఎకరాలకు మంటలు



**కాలిఫోర్నియా కరపత్రం**

అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఇటీవల చెలరేగిన కార్చిచ్చు ఇంకా శాంతించడం లేదు. దీనికి తోడు తాజాగా మరో ప్రాంతంలో కొత్తగా మంటలు చెలరేగాయి . దీంతో మళ్లీ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కాస్టాయిక్ లేక్ సమీపంలోని కొండల ప్రాంతం నుంచి అగ్నికీలలు విస్తరిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఇవి కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే 8వేలకు పైగా ఎకరాలకు వ్యాపించినట్లు తెలిపారు. దీంతో ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే నివాసాలను ఖాళీ చేయాలని హెచ్చరించారు.కాస్టాయిక్ లేక్ సమీపంలో బుధవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. కొన్ని గంటల వ్యవధిలోనే ఈ అగ్నికీలలు 39 చదరపు కిలోమీటర్ల మేర ఉన్న చెట్లను, పొదలను బూడిద చేశాయని అధికారులు వెల్లడించారు. తాజాగా కార్చిచ్చు మొదలైన ప్రాంతం.. ఇటీవల అగ్నికి ఆహుతైన ఈటన్, పాలిసేడ్స్‌కు కేవలం 64 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఈ ప్రాంతాల్లో మంటలు ఇంకా ఆరలేదు. దీనికి తోడు, దక్షిణ కాలిఫోర్నియా నుంచి వీస్తున్న బలమైన గాలులు మరింత ప్రమాదకరంగా మారాయి. గాలి బలంగా వీస్తుండటంతో మంటలు ఒక చోటు నుంచి మరో చోటుకు వేగంగా వ్యాపిస్తున్నాయి.ఆ భారతీయులను వెనక్కి రప్పిస్తాం: 'వలసల'పై జైశంకర్ కీలక వ్యాఖ్యలు అగ్నికీలల తీవ్రత దృష్ట్యా మంటలను అదుపు చేయడం అతి కష్టంగా మారిందని అధికారులు వెల్లడించారు. అయితే, అగ్నిమాపక సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. తాజా కార్చిచ్చుతో దాదాపు 50వేల మందికి పైగా ప్రజలు నివాసాలు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ గంటకు 67 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. గురువారం (అమెరికా కాలమానం ప్రకారం) నాటికి ఇది గంటకు 96 కిలోమీటర్లకు పెరగొచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే విమానాలతో వాటర్ బాంబులను జారవిడుస్తూ మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు.ఇటీవల లాస్ ఏంజెలెస్‌లోని హాలీవుడ్ సహా పలు ప్రాంతాల్లో భీకర కార్చిచ్చు చెలరేగిన సంగతి తెలిసిందే. ఆ మంటల ధాటికి 14వేల నిర్మాణాలు బూడిదయ్యాయి. 28 మంది ప్రాణాలు కోల్పోయారు. పాలిసేడ్స్‌లో మంటలను 68శాతం అదుపు చేయగా.. ఈటన్‌లో ఫైర్‌ను 91 శాతం అదుపులోకి తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ, గాలుల కారణంగా ఇవి మళ్లీ తీవ్రమవుతున్నాయి.


## ఆ భారతీయులను వెనక్కి రప్పిస్తాం: 'వలసల'పై జైశంకర్ కీలక వ్యాఖ్యలు

**కరపత్రం డెస్క్**

సరైన పత్రాలు లేకుండా అమెరికాకు వచ్చిన భారతీయులను తిరిగి స్వదేశానికి రప్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వెల్లడించారు.

వాషింగ్టన్: న్యాయపరమైన వలసలకే తాము పూర్తి మద్దతు ఇస్తామని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. సరైన పత్రాలు లేకుండా వలస వెళ్లే భారతీయులను చట్టబద్ధంగా తిరిగి స్వదేశానికి రప్పించేందుకు భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారానికి అమెరికా వెళ్లిన జైశంకర్.. తాజాగా కొంతమంది భారతీయ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య బంధం, భారత విదేశాంగ విధానం వంటి అంశాలపై అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

"భారతీయుల ప్రతిభ, నైపుణ్యాలకు ప్రపంచ స్థాయిలో గరిష్ఠ అవకాశాలు దక్కాలని మేం కోరుకుంటున్నాం. అందుకే చట్టబద్ధమైన, న్యాయపరంగా వెళ్లే వలసలకు మేం పూర్తి మద్దతు ఇస్తాం. అదే సమయంలో అక్రమ రవాణా, అక్రమ వలసలను తీవ్రంగా వ్యతిరేకిస్తాం. ఎందుకంటే ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగినప్పుడు.. ఇతర నేర కార్యకలాపాలకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. అలాంటి పరిస్థితి సరికాదు. అది దేశానికి మంచి పేరు తీసుకురాదు. అందుకే అమెరికా సహా ఏ దేశానికైనా సరే భారత పౌరులు అక్రమంగా వెళ్లినట్లు నిర్ధరిస్తే.. వారిని చట్టబద్ధంగా తిరిగి స్వదేశానికి రప్పించేందుకు మేం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం" అని జైశంకర్ వివరించారు.సరైన పత్రాలు లేకుండా అమెరికా వచ్చిన భారతీయులను వెనక్కి పంపించేందుకు ట్రంప్ సర్కారు చర్యలు మొదలుపెట్టిందంటూ వస్తోన్న వార్తలపై అడిగిన ప్రశ్నకు భారత కేంద్ర మంత్రి ఈ విధంగా బదులిచ్చారు. అగ్రరాజ్యం పంపించాలనుకుంటున్న భారతీయుల వివరాలను దిల్లీ పరిశీలిస్తోందని జైశంకర్ తెలిపారు. ప్రస్తుతానికి ఎంతమంది అనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేమన్నారు. మరో పక్క అక్రమంగా వలసవచ్చిన 18,000 మందిని భారత్ వెనక్కి తీసుకొనుందని అంతర్జాతీయ మీడియా సంస్థల్లో కథనాలు వెలువడ్డాయి.



### రష్యా, చైనాలపై ట్రంప్ ఒత్తిడి

వీసా ఆలస్యాలు ఆందోళనకరం..

ఇక భారతీయులకు అమెరికా వీసాల జారీ ఆలస్యమవుతుండటంపై నూతన విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. "వీసా తీసుకునేందుకు 400 రోజులు ఎదురుచూడటం అనేది తీవ్రమైన విషయమే. ఇది ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపిస్తుంది. వీసా ఆలస్యాల వల్ల వాణిజ్యం, పర్యటక రంగం మాత్రమే కాదు.. ద్వైపాక్షిక ప్రయోజనాలూ దెబ్బతింటాయి" అని పేర్కొన్నారు.

### పాక్‌తో వాణిజ్యాన్ని మేం ఆపలేదు..

ఈ సందర్భంగా భారత్-పాక్ సంబంధాలపైనా జైశంకర్ స్పందించారు. "పాకిస్థాన్‌తో వాణిజ్యాన్ని మేం ఎన్నడూ ఆపలేదు. దీనిపై 2019లో పాక్ ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి మేం మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదా ఇచ్చాం. కానీ, ఆ దేశం మాత్రం భారత్‌కు అలాంటి హోదాకు ఇవ్వలేదు" అని వెల్లడించారు. ఇక, బంగ్లాదేశ్‌లో పరిస్థితుల గురించి అమెరికా విదేశాంగ మంత్రితో చర్చించినట్లు తెలిపారు.